పత్రికాప్రకటన                                                    కాకినాడ, జనవరి 30, 2018.

## షటిల్ బాడ్మింటన్ దళిత తేజం నవ్యారావు.

కాకినాడకు చెందిన కుమారి మర్రి నవ్యారావు జాతీయ, అంతర్జాతీయ షటిల్ బాడ్మింటన్ పోటీలలో పాల్గొని రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు, ప్రక్కఖ్యాతులు తీసుకురావాలని ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ అన్నారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలోని సమావేశ మందిరంలో దళిత వర్గానికి చెందిన షటిల్ బాడ్మింటన్ క్రీడాకారిణి కుమారి నవ్యారావు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో గెలుపొంది అనేక పతకాలు సాధించినందుకు ఆమెను ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ సత్కరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ శివాజి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టివర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. కాకినాడకు చెందిన షటిల్ బాడ్మింటన్ క్రీడాకారిణి నవ్యారావు మలేషియా, శ్రీలంక, సిక్కిం, న్యూఢిల్లీ , బెంగళూరు, జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన జాతీయ స్థాయి స్టూడెంట్ ఒలింపిక్స్ పోటీలలో అనేక బంగారు పతకాలు సాధించినందుకు అభినందిస్తున్నానని అన్నారు. ఫిబ్రవరి నెలలో బెంగళూరు,డెహరాడూన్ లలో జరుగనున్న జాతీయ బాడ్మింటన్ పోటీలలోను, ఆగస్టు నెలలో మలేషియలో జరుగనున్న అంతర్జాతీయ షటిల్ బాడ్మింటన్ పోటీలలో పాల్గొనడానికి ఆమెకు స్పాన్సర్‌షిప్ కల్పించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈమె ప్రతిభను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలవడం జరిగిందని, ఆమె ఈ పోటీలలో పాల్గొనడానికి ఆర్థిక సహాయం అందించి రాష్ట్రం తరపున మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనడానికి ఆర్థిక సహాయం అందించాలని కోరడమైనదని అన్నారు. దళితులకు అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని ఈమెకు రానున్న పోటీలలో పాల్గొనడానికి అవసరమైన శిక్షణ కల్పించి, ఆర్థికంగా ఆదుకోవడానికి కృషి చేస్తామన్నారు. కాకినాడకు చెందిన ఈ క్రీడాకారిణికి అనేక జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనడానికి రాష్ట్ర క్రీడాధికార సంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందించడానికి జిల్లా కలెక్టరు కార్తికేయ మిశ్రాను కోరనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా షటిల్ బాడ్మెంటన్ క్రీడాకారిణి నవ్యారావు మాట్లాడుతూ తాను జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొని భారత దేశంలోని టాప్ 10 క్రీడాకారులలో ఒకరిగా నిలువాలని, రాష్ట్రానికి, దేశానికి పేరుప్రఖ్యాతలు తీసుకు రావడానికి కృషి చేస్తానన్నారు. తాను మలేషియా , శ్రీలంక స్టూడెంట్స్ ఒలింపిక్స్ పోటీలలో సింగిల్, డబుల్స్ లో అనేక బంగారు పతకాలు సాధించానని, జాతీయ స్థాయిలో 20, రాష్ట్ర స్థాయిలో 25, అనేక జిల్లాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో అనేక పతకాలు సాధించానన్నారు.

ఈ సందర్భంగా స్థానిక మదర్ థెరిసా నర్సింగ్ స్కూల్ తరపున 10వేలు రూపాయిలు ఆర్థిక సహాయాన్ని ఎస్‌సి, ఎస్‌టి కమీషన్ ఛైర్మన్ శివాజి చేతుల మీదుగా క్రీడాకారిణి నవ్యారావుకు అందజేశారు. జిల్లా తరపున జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనేందుకు ఆర్థిక సహాయం అందించడానికి తీసుకోవాలని ఎస్‌సి కార్పొరేషన్ ఎగ్జిక్యుటివ్ డైరెక్టర్‌ను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌సి కార్పొరేషన్ ఇడి డేవిడ్ రాజు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శోభారాణి, దళిత నాయకులు ధనరాశి శ్యామ్ సుందర్, బత్తిన అచ్చారావు, పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సామర్లకోటకు చెందిన ఎట్రాసిటీ బాధితురాలు ఈడి సత్యవతికి ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయంగా అందిస్తున్న చెక్కును ఒక లక్ష రూపాయల చెక్కును ఛైర్మన్ కారెంశివాజీ చేతుల మీదుగా అందించారు.

(సమాచార శాఖ చే జారీ చేయబడినది)